ప్రకృతితో ప్రయాణిద్దాం!

- వంద రోజుల సవాల్ ప్రకటించిన నగర సైక్లిస్టుల బృందం
- సుచిత్ర నుంచి ప్రారంభమై రోజూ ఐదు కిలో మీటర్ల మేర రైడ్
- ఏప్రిల్ 16 వరకు ఛాలెంజ్
- ఎక్స్‌లో హెచ్‌సీజీ టీమ్‌కు కేటీఆర్ అభినందన

సిటీబ్యూరో, జనవరి 6(నమస్తే తెలంగాణ): సైక్లింగ్.. ప్రకృతిని పలకరిస్తూ సాగే ఓ ప్రయాణం. ఆరోగ్యానికి భరోసానిచ్చే ఓ వ్యాయామం. మానసిక ప్రశాంతతను చేకూర్చే మహద్భుత క్రియ. పర్యావరణ కాలుష్యాన్ని కట్టడి చేసే ఓ ఆయుధం. అట్లాంటి సైక్లింగ్‌ను నగరంలో మరింత ప్రోత్సహించడానికి నగర సైక్లిస్ట్స్ బృందం (హెచ్‌సీజీ) వినూత్న కార్యక్రమం చేపట్టింది. అదే 'వంద రోజుల ఛాలెంజ్'. ఈ థీమ్‌తో నగరంలోని సైక్లిస్టులందరిని భాగస్వామ్యం చేసి మహానగరం వ్యాప్తంగా సైక్లింగ్ రైడ్ నిర్వహిస్తోంది. ఈ వంద రోజుల సైక్లింగ్ రైడ్ శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ రైడ్‌పై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఎక్స్‌లో హెచ్‌సీజీ సభ్యులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ పోస్ట్ చేశారు. దీంతో నగర సైక్లిస్టులు మరింత ఉత్సాహంగా రైడ్‌లో పాల్గొన్నారు. 'థాంక్యూ కేటీఆర్ సార్' అంటూ సోషల్ మీడియాలోని తమ ఖాతాల్లో షేర్ చేస్తూ అభిమానం చాటుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో అందుబాటులోకి వచ్చిన సోలార్ రూఫ్‌టాప్ సైక్లింగ్ ట్రాక్‌లో కూడా సైక్లిస్టులు రైడ్ చేసి ఆ ఫొటోలను సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకున్నారు. ఈ వంద రోజుల సవాల్ ఏప్రిల్ 16 వరకు కొనసాగుతుంది. ప్రతీ రోజు కనీసం 5 కిలో మీటర్లకు తక్కువ కాకుండా రైడ్ చేయాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు ఎన్ని కిలో మీటర్లు సైకిల్ తొక్కారో యాప్ సాయంతో రికార్డు కూడా చేస్తున్నారు. ఈ రైడ్‌కు అనూహ్య స్పందన వస్తుందని హెచ్‌సీజీ ఫౌండర్ నందనూరి రవీందర్ చెప్పారు.

సైకిల్ టూ వర్క్..!

ఇది కొనసాగుతూనే 'సైకిల్ టూ వర్క్' అనే థీమ్‌ను కూడా ప్రవేశపెట్టారు. ఇందులో ఉద్యోగులు సైకిల్ మీద కార్యాలయాలకు వెళ్లడం.. ఇంటికి చేరుకోవడం అనేది ఉంటుంది. కెనరా బ్యాంక్‌లో పనిచేసే శివా రెడ్డి, శశికళ, రాజు, మహేష్, ఉమ తదితరులు సైకిల్‌పై కార్యాలయాలకు వెళ్లి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సైకిల్ టూ వర్క్‌లో పాల్గొనే ఉద్యోగులు కూడా వంద రోజుల ఛాలెంజ్‌లో పాల్గొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం.. సైక్లిస్టుల కోసం సుమారు వంద కోట్లకు పైగా ఖర్చు చేసి 23 కిలో మీటర్ల మేర ఐటీ కారిడార్‌లో దేశంలోనే తొలి సోలార్ సైక్లింగ్ ట్రాక్‌ను తీసుకొచ్చింది. ఈ ట్రాక్‌ను అప్పటి ఐటీ మంత్రి కేటీఆర్ ప్రారంభించిన విషయం తెలిసిందే. దక్షిణ కొరియాలో ప్రపంచంలోనే మొట్ట మొదటి సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు జరిగింది. అక్కడికి వెళ్లి కేటీఆర్ బృందం అధ్యయనం చేసి మరింత సమర్థవంతంగా ఉండేలా హైదరాబాద్‌లో నిర్మించడం విశేషం.

ఛాలెంజ్‌గా పాల్గొంటున్నారు

నగరంలో సైక్లింగ్‌కు అనువైన వాతావరణం ఉంది. సైక్లింగ్ కోసం ప్రత్యేకంగా 23 కిలో మీటర్ల మేర అప్పటి మంత్రి కేటీఆర్ సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్ ప్రారంభించారు. ఇది సైక్లిస్టులను ప్రోత్సాహించడంలో చాలా ఉపయోగపడింది. మేము చాలా గర్వించాం. కేటీఆర్‌కు థాంక్స్. సైక్లింగ్ వినియోగం మరింత పెరిగాలనే ఉద్దేశంతో మేం వంద రోజుల ఛాలెంజ్‌ను తీసుకొచ్చాం. అపూర్వ స్పందన వస్తుంది. చాలా మంది కొత్త వాళ్లు ఈ రైడ్‌లో అధికంగా పాల్గొంటున్నారు. సైకిల్ టూ వర్క్ అనే కార్యక్రమానికి కూడా ఉద్యోగుల నుంచి ఆదరణ రావటం గొప్ప విశేషం.

- నందనూరి రవీందర్, ప్రెసిడెంట్, హెచ్‌సీజీ

సైక్లింగ్‌తోనే సంపూర్ణ ఆరోగ్యం

నాకు సైక్లింగ్ అంటే చాలా ఇష్టం. చాలా మంది వాహనాల్లోనే ప్రయాణించడానికి ఇష్టపడుతున్నారు. కనీసం వారి ఆరోగ్యం దృష్ట్యానైనా సైక్లింగ్ గురించి ఆలోచించడం లేదు. ప్రస్తుత కాలంలో ఒక్కో ఇంట్లో రెండు కార్లు కూడా ఉంటున్నాయి. చిన్న చిన్న పనులకు కూడా వాహనాలనే వినియోగిస్తున్నారు. వ్యాయామంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితంగా అనారోగ్యాల బారినపడుతున్నారు. జిమ్‌లకు వెళ్లి పెద్దపెద్ద బరువులను ఎత్తడం కన్నా సులభంగా సైక్లింగ్ చేసినా వంద శాతం మంచి ఫలితాలుంటాయి. సైక్లింగ్ వినియోగం పెరిగితేనే భవిష్యత్ తరాలు బాగుంటాయి. ఆ దిశగా మనం సైక్లింగ్‌ను ప్రోత్సహించాలి.

- శశికళ పున్నస్వామి, సైక్లిస్టు

దుఃఖాన్ని మింగి ఒక్కసారి నవ్వు

గ్రంథాన్ని ఆవిష్కరించిన ఆచార్య ఎన్.గోపి

'దుఃఖాన్ని మింగి ఒక్కసారి నవ్వు' గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 6: తెలంగాణ బంజారా సాహిత్య అకాడమీ, తెలంగాణ ట్రైబల్ ఇంటలెక్చువల్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో 'దుఃఖాన్ని మింగి ఒక్కసారి నవ్వు' అనే గ్రంథాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ మాజీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య ఎన్.గోపి శనివారం ఆర్ట్స్ కళాశాలలో ఆవిష్కరించారు. ఆచార్య సన్నరామ చౌహాన్ రచించిన 'అలు నుంగి నగు ఒమ్మె' కన్నడ మూలానికి, తెలుగులో కన్నడ కవి డాక్టర్ అంజనప్ప అనువదించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ దేశంలో భార్యా భర్తల బంధం గొప్పదన్నారు. జీవిత చరమాంకంలో భార్యను కలిగి ఉండటం గొప్ప వరమని అభిప్రాయపడ్డారు. భార్యను కోల్పోవడం భరించలేని వేదనను కలిగిస్తుందని చెప్పారు. ఇటువంటి అనువాదాలు మరెన్నో రావాలని ఆకాంక్షించారు. అప్పుడే భాషల మధ్య అంతరాలు తగ్గుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గణేశ్, వాణిజ్య పన్నుల శాఖ మాజీ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ ఎం.ధనుంజయ్ నాయక్, ఓయూ తెలుగు విభాగం మాజీ హెడ్ ప్రొ. సూర్యాధనుంజయ్, ప్రొ. కాశిం, ప్రొ. లింగప్ప, ప్రొ. అణ్ణమ్మ, ప్రొ. సన్నరామ చౌహాన్, డాక్టర్లు అంజనప్ప, భూక్యా రాజారాం నాయక్, వై.సైదులు హాజరయ్యారు.

రావు ఐఐటీ అకాడమీకి జరిమానా

నాంపల్లి కోర్టులు, జనవరి 6(నమస్తే తెలంగాణ): రావు ఐఐటీ అకాడమీకి వినియోగదారుల కమిషన్ జరిమానా విధించింది. రావు ఐఐటీ అకాడమీలో కోచింగ్ తరగతులకు తన కూతురు హాజరుకాలేదని, ఉద్యోగరీత్యా తాము పంజాబ్‌కు బదిలీ కావడంతో వెళ్లిపోవాల్సి వచ్చిందని కుల్‌వంత్‌సింగ్ అనే వ్యక్తి పేర్కొన్నారు. అకాడమీకి డబ్బులు చెల్లించినా.. రశీదు ఇవ్వలేదన్నారు. తాము అకాడమీకి చెందిన బ్యాగ్‌తో పాటు పుస్తకాలను తిరిగి అందజేశామన్నారు. అయితే అకాడమీ యజమాని చెక్‌ను అందిస్తే..అది బౌన్స్ అయ్యిందన్నారు. మెసేజ్‌లు, ఫోన్లు చేసినా.. యజమాని రాహుల్ స్పందించకపోవడంతో కమిషన్‌ను ఆశ్రయించానన్నారు. కాగా, ఢిల్లీ వినియోగదారుల కమిషన్ బెంచ్-3 రిచా జిందాల్ (అధ్యక్షురాలు), అనిల్‌కుమార్ కౌషల్ (సభ్యులు) సమక్షంలో విచారణ పూర్తి చేశారు. అనంతరం 10వేల జరిమానాతో పాటు కోర్టు ఖర్చులు 10వేలతో కలిపి ఫిర్యాదుదారుడు కుల్‌వంత్‌సింగ్‌కు చెల్లించాలని రావు ఐఐటీ అకాడమీకి కమిషన్ ఆదేశించింది. అలాగే చెల్లించిన డబ్బులు సైతం రూ.17,177ను తిరిగి ఇవ్వాలని తీర్పు వెల్లడించింది.

పార్క్ హయత్‌లో పోల్కీ జువెలరీ

బంజారాహిల్స్, జనవరి 6: జైపూర్‌కు చెందిన ప్రతిష్టాత్మక జువెలరీ సంస్థ జేకేజే ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో పోల్కీ జువెలరీ ప్రదర్శనను ప్రారంభించింది. టాలీవుడ్ హీరోయిన్ తేజస్వీ మదివాడ ఇందుకు ముఖ్య అతిథిగా విచ్చేసి అద్భుతమైన పోల్కీ ఆభరణాలు ధరించి సందడి చేశారు. జోధా అక్బర్ సినిమాలో ఐశ్వర్యారాయ్ ధరించిన ఆభరణాల నమూనాలను ప్రత్యేకంగా ఇక్కడ ప్రదర్శనలో ఉంచారు.

గీత సంఘాలను ఆదుకోండి

హిమాయత్‌నగర్, జనవరి 6: రాష్ట్ర వ్యాప్తంగా కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగించే లక్షలాది మంది వృత్తిదారుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్ చేశారు. హిమాయత్‌నగర్‌లోని సంఘం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ, పట్టణాలలో అన్ని కల్లుగీత సహకార సంఘాలకు వన పెంపకం, పది ఎకరాల భూమి, కల్లు దుకాణం ఏర్పాటుకు 2000 గజాల స్థలం కేటాయించాలని కోరారు. ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కిందపడి మృతి చెందిన గీత కార్మికుల కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. గీత వృత్తిదారులకు పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 6: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఈ నెల 15న నిర్వహించాల్సిన బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ రెండో సెమిస్టర్ పరీక్షను వాయిదా వేసినట్లు ఓయూ పరీక్షల విభాగం కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15న సెలవు ప్రకటించిన నేపథ్యంలో ఆ రోజు నిర్వహించాల్సిన పరీక్షను వాయిదా వేసినట్లు చెప్పారు. ఈ పరీక్షను తిరిగి ఈ నెల 22వ తేదీన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీలు..

ఉస్మానియా వర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేశారు. ఎంబీఏ (ఈవినింగ్) ఐదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 17వ తేదీ నుంచి, ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్ - డే) కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 5వ తేదీ నుంచి నిర్వహించనున్నారు.

పరీక్షా ఫలితాలు విడుదల

బీఏ (లాంగ్వేజెస్) (సీబీసీఎస్), బీఏ (లాంగ్వేజెస్) (నాన్ సీబీసీఎస్), ఓఎల్‌సీసీ, పీడీసీ తదితర కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేశామని ఓయూ అధికారులు చెప్పారు. వాటిని www.osmania.ac.in వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు పేర్కొన్నారు.

యాక్టివాపై వెళ్తుంటే.. బస్సు ఢీకొని...

ఖైరతాబాద్, జనవరి 6 : ఆర్టీసీ బస్సు ఓ ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన సైఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రవీంద్ర భారతి రోడ్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....బండ్లగూడ జాగీర్‌కు చెందిన శ్రీరాములు (60) మాసబ్ ట్యాంక్ నుంచి బషీర్‌బాగ్‌కు యాక్టివాపై వెళ్తున్నాడు. వెనుక నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంట్లో దొంగలు పడి.. 30 తులాల బంగారం చోరీ

బండ్లగూడ, జనవరి 6: ఓ ఇంట్లో దొంగలు పడి బంగారాన్ని ఎత్తుకెళ్లారు. అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం.. పాండురంగానగర్‌లో ఉంటున్న అశోక్ పైవేటు ఉద్యోగి. శుక్రవారం ఉదయం అతడు డ్యూటీకి వెళ్లగా, భార్య రష్మి ఇంటి తాళం వేసి..కిరాయిదారులకు ఇచ్చి గుడికి వెళ్లింది. శనివారం ఉదయం వారు తిరిగి రాగా, ఇంట్లోని బీరువా తాళాలు తెరిచి ఉండటంతో దొంగతనం జరిగినట్లు గుర్తించారు. బీరువాలోని 30 తులాల బంగారాన్ని దోచుకెళ్లినట్లు అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

- కార్నివాల్ ఫర్ ఏ కాస్..

గచ్చిబౌలిలోని ఓక్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం ''కార్నివాల్ ఫర్ ఏ కాస్'' పేరిట నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ నటి, యాంకర్ సుమ కనకాల, ఆమె కొడుకు, వర్ధమాన నటుడు రోషన్ కనకాలతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిలోని ఆసక్తిని గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు ఈ తరహా కార్నివాల్ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఓక్రిడ్జి ప్రిన్సిపాల్ దీపికారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- శేరిలింగంపల్లి, జనవరి 6

- ఏఐ చందమామ కథలు ఆవిష్కరణ

గచ్చిబౌలిలోని స్వేచ్ఛ కార్యాలయంలో శనివారం ''ఏఐ చందమామ కథలు'' పేరిట రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఆర్కా మీడియా వర్క్స్ వ్యవస్థాపకుడు శోభు యార్లగడ్డ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరావు, ప్రముఖ గాయకుడు రామ్ మిరియాల, ప్రొఫెసర్ గౌరవ్ రైనాలతో పాటు స్వేచ్ఛ వ్యవస్థాపకులు కిరణ్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

- శేరి లింగంపల్లి, జనవరి 6

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్ ప్రారంభం

సిటీబ్యూరో, జనవరి 6 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర పంజాగుట్ట బ్రాంచ్ తోపాటు రాజ్‌భవన్ రోడ్డులో మిడ్ కార్పొరేట్ బ్రాంచ్‌ను శనివారం తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు బ్యాంకింగ్ సేవలను అందించేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని, ఆర్థిక అవసరాలను తీర్చడంలో ముందుంటుందని చెప్పారు. బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశీష్ పాండే ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భర్తకు ఫోన్ చేసిన శ్యామల.. ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి.. రూ.40 వేలకు తులం బంగారం ఇస్తామని నమ్మబలికాడని, ఆ వ్యక్తికి ఇంట్లో ఉన్న రూ. 6.50 లక్షలతో పాటు రూ. 85 వేలు ఆర్టీజీఎస్ ద్వారా పంపించానని తెలిపింది. దీంతో ప్రశాంత్ తాను ఊరు నుంచి రాగానే పోలీసులకు ఫిర్యాదు చేద్దామని చెప్పాడు. ఈ నెల 3న అతడు ఇంటికి రాగా, శ్యామల, బంగారం కనిపించలేదు. శనివారం ప్రశాంత్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మంలో పంజాగుట్ట బ్రాంచ్ మేనేజర్ పి.మనోహర్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ మేనేజర్ జి.రమేశ్, జీఎంలు ఏఎఫ్ కబాడే, చిత్రదార్, జోనల్ మేనేజర్ సుశాంత్‌కుమార్, జోన్ అధికారులతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

అగ్గువకు బంగారం అని నమ్మి..

జీడిమెట్ల, జనవరి 6 : అత్యాశకు పోయిన ఓ మహిళ డబ్బును పోగొట్టుకున్నది. ఆమె భర్త పోలీసులకు ఫిర్యాదు చేద్దామని అనడంతో ఇంటి నుంచి వెళ్లిపోయింది. జీడిమెట్ల ఎస్ఐ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రశాంత్, శ్యామల దంపతులు గాజులరామారం డివిజన్ నెహ్రూనగర్‌లో నివాసముంటున్నారు. వారం కిందట ప్రశాంత్ పని నిమిత్తం ఇతర ప్రాంతానికి వెళ్లాడు. ఈ

కర్ణాటక బాలుడి అదృశ్యం

అదృశ్యమైన బాలుడు ఆకాశ్ మల్లికార్జున్

కాచిగూడ, జనవరి 6 : కాచిగూడ రైల్వేస్టేషన్ ఆవరణలో కర్ణాటక బాలుడు అదృశ్యమయ్యాడు. ఎస్సై సుభాశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకకు చెందిన సంతోష్‌కుమార్ కుమారుడు ఆకాశ్ మల్లికార్జున్(13) 5వ తరగతి వరకు చదువుకున్నాడు. నవంబర్ 4న ఎల్‌వీ ప్రసాద్ కంటి దవాఖానలో తండ్రి కంటి చికిత్స నిమిత్తం కర్ణాటక నుంచి రైల్‌లో 3వ తేదీన రాత్రి కాచిగూడ రైల్వేస్టేషన్‌కు తల్లిదండ్రులతో కలిసి వచ్చాడు. రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న పోస్టాఫీస్ పుట్‌పాత్‌పై రాత్రి పడుకున్నారు. తెల్లవారుజామున చూసే సరికి ఆకాశ్ మల్లికార్జున్ కన్పించలేదు. రెండు నెలలుగా ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో తల్లి రమాదేవి శనివారం రాత్రి కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సంక్రాంతికి రైళ్లన్నీ ఫుల్

అనేక మార్గాల్లో ప్రత్యేక రైళ్లకు డిమాండ్

సిటీబ్యూరో, జనవరి 6(నమస్తే తెలంగాణ): సంక్రాంతి పండుగతో పాటు, శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేస్తున్న అదనపు రైళ్లు ఏ మాత్రం సరిపోవడం లేదన్న అభిప్రాయాలు ప్రయాణికుల నుంచి వ్యక్తమవుతున్నాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో తెలంగాణ నుంచి సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్ల నుంచి అధిక సంఖ్యలో ప్రయాణికులు ఏపీలోని రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఏలూరు, నెల్లూరు, ఒంగోలుతో పాటు కడప, కర్నూలు, అనంతపురం ప్రాంతాలకు వెళ్లనున్నారు. నగరం నుంచి ఆయా ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య అప్పుడే మొదలు కాగా, ప్రధాన రైల్వే స్టేషన్లన్నీ రద్దీగా మారాయి. మరోవైపు, ఈ నెల 12 నుంచి 16 వరకు స్కూళ్లు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ఆయా రోజుల్లో ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. పండుగ నేపథ్యంలో ప్రత్యేక రైళ్లలో గరిష్టంగా 50 శాతం వరకు వసూలు చేస్తున్న అదనపు ఛార్జీ వసూలు చేయొద్దని ప్రయాణికులు కోరుతున్నారు.

సురేందర్ సేఫ్..

పోలీసుల అదుపులో కిడ్నాపర్

శేరిలింగంపల్లి, జనవరి 6: ఐటీ కారిడార్‌లో కలకలం రేపిన రాయదుర్గం కిడ్నాప్ కేసును పోలీసులు ఛేదించినట్లు సమాచారం. శుక్రవారం సాయంత్రం కర్నూలు జిల్లా అత్మకూరు వద్ద అటవీ శాఖ సిబ్బంది సహాయంతో సురేందర్ కిడ్నాపర్ల చెర నుంచి ప్రాణాలతో బయటపడినట్లు తెలుస్తున్నది. అనుమానాస్పదంగా వెళ్తున్న కారును అటవీ శాఖ సిబ్బంది ఆపి తనిఖీ చేస్తుండగా.. సురేందర్ సహాయం కోసం అరిచాడు. కారులో ఉన్న సురేందర్‌తో పాటు కిడ్నాపర్‌ను అటవీశాఖ సిబ్బంది అదుపులోకి తీసుకొని.. సైబరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు సురేందర్‌ను సురక్షితంగా శనివారం నగరానికి తీసుకురాగా, నిందితుల్లో ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. పారిపోయిన మిగతా కిడ్నాపర్ల కోసం ముమ్మర గాలింపు చేపడుతున్నట్లు తెలుస్తోంది.

తండ్రి కూతురుపై వీధి కుక్క దాడి...

దుండిగల్, జనవరి 6: వీధి కుక్క దాడిలో తండ్రి, కూతురు గాయపడ్డారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...నిజాంపేట్‌లోని బండారీ లే అవుట్ కాలనీకి చెందిన నరేశ్‌కుమార్ శనివారం సాయంత్రం తన ఐదేండ్ల కూతురును తీసుకుని బైక్‌పై బాచుపల్లి వైపు వెళ్తున్నాడు. డీమార్ట్ వద్ద బైక్‌ను నిలిపి.. ఫోన్ మాట్లాడుతుండగా వీధి కుక్క ఒక్కసారిగా నరేశ్‌కుమార్ ఆయన కూతురుపై దాడిచేసి గాయపర్చింది. నరేశ్ కుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.

ఘనంగా పతంజలి యోగాపీఠ్ 29వ వ్యవస్థాపక దినోత్సవం

ఆచార్యకులం కొత్త శాఖకు శంకుస్థాపన చేస్తున్న రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పతంజలి వ్యవస్థాపకుడు రాందేవ్ బాబా, తదితరులు

జూబ్లీహిల్స్, జనవరి 6: పతంజలి యోగాపీఠ్ 29వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పతంజలి యోగాపీఠ్ మహర్షి దయానంద్ సరస్వతి జీ 200వ జయంతి, గురుకుల జ్వాలాపూర్ వ్యవస్థాపకుడు పూజ్య స్వామి దర్శనానంద్ జీ జయంతి సందర్భంగా దేశ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందనలు తెలిపారు. ఉత్తమ గురుకులం 'పతంజలి గురుకులం' దేశంలోనే అత్యుత్తమ విద్యా సంస్థ ఆచార్య కులం కొత్త శాఖకు పునాది రాయి వేసింది. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ గురుకులాల్లో విద్యతో పాటు స్వచ్ఛత, నైతికత అనే పాఠాలను కూడా సమాజంలో బోధించారన్నారు. మన గురుకుల సంప్రదాయాన్ని దాదాపు అంతం చేసిన కుట్రలో భాగంగానే మెకాలే ఇలాంటి విద్యా వ్యవస్థను అభివృద్ధి చేశారన్నారు. కానీ స్వామి రామ్‌దేవ్ జీ మహారాజ్ వంటి సన్యాసి మహానుభావుడు పతంజలి గురుకులానికి శంకుస్థాపన చేసి గురుకుల సంప్రదాయానికి మళ్లీ వైభవం తెచ్చాడు. స్వామి రామ్‌దేవ్ జీ మార్గదర్శకత్వంలో నిర్వహించబడుతున్న పతంజలి గురుకులం భారతీయ సంస్కృతికి, సనాతనానికి పతాకధారిగా మారాలని ఆశిస్తున్నానన్నారు. కార్యక్రమంలో స్వామి రామ్‌దేవ్‌జీ మహారాజ్ మాట్లాడుతూ గురుకులంలో విద్యనభ్యసించి మానవాళి సేవకోసం భారీ ఆర్థిక సామ్రాజ్యాన్ని నెలకొల్పామన్నారు. ప్రస్తుతం రూ.600 కోట్లతో పతంజలి గురుకులం, ఆచార్యులకు సిద్ధం చేసే యోచనలో ఉన్నారని, వచ్చే ఐదేళ్లలో విద్యారంగ అభివృద్ధికి రూ.5 నుంచి 10 వేల కోట్లు వెచ్చించాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. మహర్షి దయానంద్ అడుగుజాడలను అనుసరించి మనం యోగ ధర్మం కంటే జాతీయ వాదాన్ని ఉన్నతంగా ఉంచమన్నారు. పతంజలి యోగా పీఠం ప్రధాన కార్యదర్శి ఆచార్య బాలకృష్ణ జీ మాట్లాడుతూ పరిమిత వనరులతో ఈ సంస్థను ప్రారంభించడం ద్వారా పూజ్యస్వామి దర్శనానంద్‌జీ కలలు కన్నారని, రామ్‌దేవ్ జీ మహారాజ్ వాటిని సాకారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజ్యసభ ఎంపి సుధాంశు త్రివేది, అమిటీ గ్రూప్ చైర్మన్ డాక్టర్ అశోక్ చౌహాన్, బాబా బాలకనాథ్ జీ మహారాజ్, లక్ష్మణ్ గురూజీ, అఖారా పరిషత్ అధ్యక్షుడు స్వామి రవీంద్రపురి జీ మహారాజ్, మహా మండలేశ్వర స్వామి హరిచేతనంద్ జీ మహారాజ్, స్వామి యతీశ్వరానంద్, సత్యపాలశ్, ధన్సింగ రావత్, రమేష్ పోఖ్రియాల్ 'నిశాంక్', శోభిత్ గార్గ్, మదన కౌశిక్, ప్రణవ్ సింగ్ ఛాపియన్, రాకేశ్ టికైత్, సురేష్ చంద్ర ఆర్య, ఆచార్య స్వదేశ్, వినయ్‌ఆర్య, దయానంద్ చౌహాన్, స్వామి ఆర్యవేశ్, ఆచార్య సుమేష్, ఆచార్య సుకామ, సుశీల్ చౌహాన్, స్వామి పూర్ణానందతో పాటు ఆర్య సమాజ పండితులు, శ్లోకాలు..సన్యాసి మహా పురుషులు, హరిద్వార్‌లోని పూజ్య ఆచార్యులు పాల్గొన్నారు.

సమాన పనికి.. సమాన వేతనం ఇవ్వాలి

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నరసింహా

హిమాయత్‌నగర్, జనవరి 6 : రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ రంగంలోని ఎన్‌హెచ్ఎం స్కీం కింద వివిధ విభాగాల్లో పనిచేసే కాంట్రాక్ట్ ఉద్యోగులకు లేబర్ యాక్ట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కొనసాగుతున్న